# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



News Portal Designing
Epaper Designing &
Web Hosting

Vn Media

+91 8099779988

vntelugudaily@gmail.com



సంపుటి : 3 | సంచిక : 287 | బుధవారం 25 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## డీజీపీ ఎదుట లొంగిపోయిన
# మావోయిస్టు అగ్రనేతలు

- దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- మావోయిస్టు నేతలు అజ్ఞాతం వీడటంతో ముగిసిన దండకారణ్య పోరు



హైదరాబాద్

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిలు ఉన్నారు. లొంగిపోయిన నలుగురు మావోయిస్టులకు డీజీపీ రివార్డు చెక్కులను అందించారు. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, - మిగతా3లో



## రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

- యుద్ధ నిర్ణయం రాజకీయమే కానీ సైనికులది కాదని వ్యాఖ్య
- ఇండో, యూఎస్ ట్రేడ్ ఒప్పందం రైతులకు వ్యతిరేకమని ఆరోపణ
- పార్లమెంట్‌ను పక్కన పెట్టి ట్రంప్‌తో మోదీ డీల్ చేశారంటూ విమర్శ
- లోక్‌సభలో మాట్లాడనివ్వలేదని ఆవేదన

## మున్సిపల్ ఎన్నికల తరహాలోనే
# పరిషత్ ఎన్నికలు

- తెలంగాణలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు
- కేంద్రంలో రిజర్వేషన్ల అంశం తేలాకే ముందుకు!
- మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండా, పరిషత్ ఎన్నికల అంశాలపై చర్చ
- బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ తీర్మానంపై కేంద్రం నిర్ణయానికై ఎదురుచూపు
- విషయం తేలితే పరిషత్ ఎన్నికలకు వెళ్లే అవకాశం



హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా బీసీలకు కేటాయిస్తామన్న రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండాపై పరిషత్? ఎన్నికలతో పాటు మరికొన్ని రాజకీయ అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలని. అప్పటి వరకు జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించకుండా వేచి చూద్దామని సీఎం రేవంత్? ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు సీఎం మాటలకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలోని మున్సిపల్ ఎన్నికల్లో - మిగతా3లో



# చైనా జే-20కి చెక్...

- రష్యా మోడ్రన్ స్టెల్త్ విమానాల వైపు భారత్ చూపు!
- ఐదో తరం స్టెల్త్ విమానాల కోసం భారత్ ప్రయత్నాలు!
- రష్యా సుఖోయ్ ఎస్‌యు-57 ఫైటర్ జెట్లపై భారత వాయుసేన ఆసక్తి
- ఆపరేషన్ సిందూర్ తర్వాత స్టెల్త్ టెక్నాలజీ ప్రాముఖ్యత గుర్తింపు
- చైనా జే-20కి పోటీగా వాయుసేనను ఆధునీకీకరించే ప్రణాళిక
- స్వదేశీ ఏఎంసీఏ ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో మధ్యంతర పరిష్కారంగా పరిశీలన
- దాదాపు 40 విమానాల కొనుగోలుకు చర్చలు!



## కేరళమ్‌గా కేరళ రాష్ట్రం పేరు

- కేరళ పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం
- కేరళ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

## రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు దూరంగా
# కేంద్ర గ్రాంట్లు




- రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు
- ఆశించిన దానిలో మూడో వంతు రావడం లేదు
- బడ్జెట్ అంచనాలకు దూరంగా కేంద్ర గ్రాంట్లు
- ఏటా బడ్జెట్‌లో గ్రాంట్ల మొత్తాన్ని భారీగా అంచనా వేస్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఆశించిన దానిలో మూడోవంతు కూడా రాని నిధులు

హైదరాబాద్

కేంద్రం నుంచి వస్తున్న గ్రాంట్లు బడ్జెట్ అంచనాలను ఏమాత్రం అందుకోవడం లేదు. ఏటా రాష్ట్ర బడ్జెట్‌లో గ్రాంట్ల మొత్తాన్ని భారీగా అంచనా వేస్తూ వస్తున్నారు. తీరా చూస్తే నిధులు మాత్రం ఆశించిన దానిలో మూడో వంతు కూడా రావడం లేదు. ఫలితంగా బడ్జెట్ అంచనాలకు దూరంగా ఉంటోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి పన్నుల్లో వాటాతో పాటు రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు వస్తుంటాయి. ఈ నిధులు వివిధ రూపాల్లో వస్తుంటాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి కేంద్ర ఆర్థికసంఘం ఇచ్చే సిఫార్సులకు అనుగుణంగా రాష్ట్రాలకు కేంద్రం గ్రాంట్ల రూపంలో నిధులు ఇస్తుంది. స్థానిక సంస్థలకు ఇచ్చే నిధులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ కింద ఈ నిధులు ఉంటాయి. ఎన్నికల నిర్వహణ, తదితర షరతులకు లోబడి ఈ నిధులను కేంద్రం రాష్ట్రాలకు విడుదల చేస్తుంది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా కూడా రాష్ట్రాలకు నిధులు వస్తుంటాయి. ఆయా పథకాల నిబంధనలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే వాటాకు అనుగుణంగా కేంద్రం నిధులు ఇస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలు, అవసరాలను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం తన విచక్షణ మేరకు రాష్ట్రాలకు ప్రత్యేక గ్రాంట్ల రూపంలో - మిగతా3లో



## రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకో.. నువ్వు చెప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారు
- ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోం
- 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి
- బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు

ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం - మిగతా3లో



## అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు

- ఇరాన్‌తో ఉద్రిక్తతల నడుమ టాయిలెట్లతో తిప్పలు!
- అమెరికా యుద్ధనౌక జెరాల్డ్ ఫోర్డ్‌లో సమస్యలు
- నౌకలోని టాయిలెట్లు, మురుగునీటి వ్యవస్థ తరచూ విఫలం



## జయలలిత జయంతికి గుడ్‌న్యూస్

- కొత్త పార్టీపై శశికళ పరోక్ష సంకేతాలు
- తమిళనాడు మాజీ సీఎం జయలలిత 78వ జయంతి వేడుకలు
- తన స్నేహితురాలు జయలలితకు నివాళులర్పించిన శశికళ
- ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు

## అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు...



మధ్యప్రాచ్యంలో ఇరాన్‌తో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ, అమెరికా తన సైనిక శక్తిని పెద్ద ఎత్తున మోహరిస్తోంది. అయితే, ఈ కీలక సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన విమాన వాహక నౌక యూఎస్‌ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ ఊహించని సమస్యలతో సతమతమవుతోంది. యుద్ధ సన్నాహాల కంటే ఎక్కువగా.. నౌకలోని మరుగుదొడ్ల వ్యవస్థ విఫలమవడం సుమారు 5,000 మంది సిబ్బందికి నరకం చూపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో, మధ్యప్రాచ్యంలో సైనిక శక్తిని ప్రదర్శించేందుకు ఈ నౌకను రంగంలోకి దించారు. గత ఏడాది జూన్‌లో సముద్రంలోకి వచ్చిన ఈ నౌక మోహరింపును ఇప్పటికే రెండుసార్లు పొడిగించారు. దీంతో సిబ్బంది దాదాపు 8 నెలలుగా సముద్రంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. సాధారణంగా శాంతికాలంలో ఆరు నెలలకు మించి డెప్లాయ్‌మెంట్ (మోహరింపు) ఉండదు. ఇది మరో 11 నెలల వరకు కొనసాగితే, అమెరికా నేవీ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన నిరంతర డెప్లాయ్‌మెంట్‌గా రికార్డు సృష్టిస్తుందని రిటైర్డ్ రియర్ అడ్మిరల్ మార్క్ మాంట్‌గోమరీ వాల్ స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. సుమారు 13 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.1 లక్షల కోట్లు) భారీ వ్యయంతో నిర్మించిన ఈ నౌకలో ఏర్పాటు చేసిన వాక్యూమ్ ఆధారిత ప్లంబింగ్ వ్యవస్థే ప్రధాన సమస్యగా మారింది. ఇందులో దాదాపు 650 టాయిలెట్లు ఉన్నాయి. ఏదైనా ఒక టాయిలెట్‌లో సమస్య వస్తే, ఆ సెక్షన్‌లోని అన్ని టాయిలెట్లు పనిచేయకుండా పోతున్నాయి. టీ-షర్టులు, తాళ్లు వంటి వస్తువులు పైపుల్లో ఇరుక్కుపోవడం, కొన్నిసార్లు టాయిలెట్ విడిభాగాలు ఊడిపోవడం వంటి కారణాలతో ఈ వ్యవస్థ తరచూ మొరాయిస్తోంది. జనవరిలో ఎన్‌పీఆర్ రిపోర్ట్ ప్రకారం, ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యాయని తెలుస్తోంది. ఈ సాంకేతిక సమస్యల పరిష్కారానికి నావికా సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. లీక్‌లను అరికట్టేందుకు కొందరు సిబ్బంది రోజుకు 19 గంటల వరకు పనిచేస్తున్నట్లు సమాచారం. డెప్లాయ్‌మెంట్ గడువును పదేపదే పొడిగించడంతో సిబ్బంది శారీరకంగా, మానసికంగా తీవ్ర అలసటకు గురవుతున్నారు. నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉండటం వారిని మరింత కుంగదీస్తోంది. నౌక కదలికలను రహస్యంగా ఉంచే 'ఘోస్ట్ మోడ్' కారణంగా బయటి ప్రపంచంతో సంప్రదింపులు కూడా పరిమితమయ్యాయి. ఈ ఒత్తిడితో విసిగిపోయిన కొందరు నావికులు, ఈ డ్యూటీ ముగిసిన వెంటనే నేవీని విడిచిపెట్టాలని భావిస్తున్నట్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో యూఎస్‌ఎస్ అబ్రహం లింకన్‌తో పాటు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరడంతో రెండు విమాన వాహక నౌకలు మోహరించినట్లు అయింది. ఈ అంతర్గత సమస్యలు సిబ్బంది నైతిక స్థైర్యంపై ప్రభావం చూపుతున్నప్పటికీ, నౌక యుద్ధ సామర్థ్యంపై ఎలాంటి ప్రభావం లేదని అధికారులు చెబుతున్నారు.

## 'జయలలిత జయంతికి గుడ్‌న్యూస్'



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత జయంతి వేళ ఆమె స్నేహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ కీలక ప్రకటన చేశారు. జయలలిత జయంతి వేడుకలకు ముందు శుభవార్త వస్తుందని వ్యాఖ్యానించారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన నేపథ్యంలో శశికళ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో శశికళ తాజాగా చేసిన వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. జయలలితకు నివాళులర్పించిన అనంతరం శశికళ చేసిన వ్యాఖ్యలు తాను కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నానని ఆమె పరోక్షంగా సంకేతాలు ఇచ్చినట్లు అయ్యింది. ఫిబ్రవరి 24 (మంగళవారం) తమిళనాడు మాజీ సీఎం జయలలిత జయంతి. ఈ క్రమంలో శశికళ అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎంజీ రామచంద్రన్, జయలలిత స్మారక మందిరాల వద్ద పుష్పగుచ్ఛాలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తన రాజకీయ అరంగేట్రం గురించి శశికళ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. "ఈ రోజు అమ్మ (జయలలిత) పుట్టినరోజు సందర్భంగా ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఆ కార్యక్రమంలో శుభవార్త వస్తుంది. " అని వ్యాఖ్యానించారు.

### పార్టీ నుంచి సస్పెండ్

మాజీ సీఎం జయలలిత 2016 డిసెంబర్‌లో మరణించడంతో, అప్పట్లో ఆమె నెచ్చెలి శశికళ అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. అంతలోనే శశికళ అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్లారు. దీంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాగా, తమిళనాడులో మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెల ప్రారంభంలో శశికళ చెన్నైలో తన మద్దతుదారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శశికళ సన్నిహితుడు అరసన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము చిన్నమ్మతోనే (శశికళ) ఉన్నామని, ఆమెకు అండగా నిలుస్తామని అరసన్ అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో శశికళ ఏ నిర్ణయం తీసుకున్నా తాము అందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. తాను చిన్నప్పటి నుంచి వీకే శశికళ, ఆమె భర్త నటరాజన్‌కు చాలా నమ్మకమైన మద్దతుదారుడినని చెప్పారు. ఎప్పటికీ అలాగే కొనసాగుతానని స్పష్టం చేశారు. అయితే 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు శశికళ తన మద్దతుదారులతో సమావేశం అవ్వడం, ఇతర పరిస్థితులను బట్టి ఆమె కొత్త పార్టీ పెట్టనున్నారని వార్తలు వినిపించాయి. అందుకు తగ్గట్లుగానే జయలలిత జయంతి నాడు శశికళ పరోక్ష సంకేతాలు ఇచ్చారు.

### మోదీ, అమిత్ షా నివాళులు

మరోవైపు, జయలలిత 78వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్రహోం మంత్రి అమిత్ షా ఆమెకు నివాళులర్పించారు. జయలలిత సేవలను గుర్తు చేసుకున్నారు. తమిళనాడులో సంక్షేమ ఆధారిత పాలన, మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి పాటుపడిన ఆకర్షణీయమైన నాయకురాలు, అత్యుత్తమ పాలనాదక్షత కలిగిన నేత జయలలిత అని మోదీ కొనియాడారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'జయలలితను ఆమె జయంతి సందర్భంగా స్మరించుకుంటున్నాం. ఆకర్షణీయ నాయకురాలిగా, అత్యుత్తమ పాలనాదక్షత కలిగిన నేతగా ఆమె ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. ఆమె జీవిత ప్రయాణం అపారమైన ధైర్యం, దృఢ సంకల్పంతో కూడుకున్నది. తమిళనాడు ముఖ్యమంత్రిగా మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధిపై బలమైన సంకల్పంతో సంక్షేమ ఆధారిత పాలనను ఆమె కొనసాగించారు." అని మోదీ పేర్కొన్నారు.

### 'పేదల సంక్షేమం, మహిళల హక్కుల కోసం జయలలిత కృషి చేశారు'

అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ సైతం జయలలితకు నివాళులర్పించారు. ఈ క్రమంలో తమిళనాడులోని పేదల సంక్షేమం, మహిళల సాధికారత కోసం జయలలిత చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. "తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకురాలు జె. జయలలిత జయంతి సందర్భంగా ఆమెకు నా హృదయపూర్వక నివాళులు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత కోసం ఆమె అంకితభావంతో కృషి చేశారు. తమిళనాడును అభివృద్ధి పథంలో నడిపించారు. ఆమె పరిపాలన ప్రయోజనాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా చేరేలా చూసుకున్నారు. ప్రజా సేవ పట్ల ఆమె నిబద్ధత ఎప్పటికీ అందరికీ ప్రేరణగా ఉంటుంది." అని అమిత్ షా ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# కేరళమ్‌గా కేరళ రాష్ట్రం పేరు

కేరళ రాష్ట్రం పేరును 'కేరళమ్'గా మార్చాలన్న ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి మండలి మంగళవారం ఆమోదం తెలిపింది. నూతన పీఎంఓ కాంప్లెక్స్ 'సేవా తీర్థ్'లో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

'కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన తరువాత, భారత రాష్ట్రపతి 'కేరళ పేరు మార్పు బిల్లు, 2026'ను కేరళ రాష్ట్ర శాసనసభకు పంపిస్తారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారం, కేరళ రాష్ట్రం తన అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఈ ప్రక్రియను చేపడతారు. కేరళ శాసనసభ అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాత, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి సిఫారసుతో పార్లమెంట్?లో కేరళ పేరు మార్పు బిల్లు- 2026ను ప్రవేశపెడుతుంది' అని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

వాస్తవానికి కేరళ పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ 2024 జూన్ 24న కేరళ శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. "మలయాళం భాషలో రాష్ట్రం పేరు 'కేరళం'. 1956 నవంబర్ 1న భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడ్డాయి. కేరళ పిరవి దినం కూడా నవంబర్ 1నే జరుగుతుంది. వాస్తవానికి స్వాతంత్ర్య పోరాట కాలం నుంచే మలయాళం మాట్లాడే వారందరికీ కలిపి 'ఐక్య కేరళం' కావాలనే డిమాండ్ బలంగా ఉండేది. అయితే రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్?లో మాత్రం 'కేరళ' అని నమోదు చేశారు. అందుకే ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం" అని 2024లో చేసిన ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

### రాష్ట్రాల పేర్లు ఇలా మార్చవచ్చా?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, ఇప్పటికే ఉన్న రాష్ట్రాల పేర్లను మార్చే అధికారం పార్లమెంట్?కు ఉంటుంది. అయితే



ఇలాంటి బిల్లును రాష్ట్రపతి సిఫారసు లేకుండా పార్లమెంట్?లో ప్రవేశపెట్టడానికి వీల్లేదు. అంతేకాదు సంబంధిత రాష్ట్ర శాసనసభకు ఆ బిల్లును పంపి నిర్ణీత సమయంలోగా అభిప్రాయాలను కోరాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే కేరళ రాష్ట్రం పేరు మార్పు అంశాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిశీలించింది. కేంద్ర హోం మంత్రి అమిత్? షా ఆమోదంతో డ్రాఫ్ట్ కేబినెట్ నోట్?ను న్యాయవ్యవహారాల శాఖ, శాసన సభ విభాగాలకు, న్యాయమంత్రిత్వ శాఖలకు పంపారు. వారు కూడా ఈ ప్రతిపాదనకు తమ సమ్మతిని తెలియజేశారు.

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

మంగళవారం కేంద్ర కేబినెట్ కేరళ పేరు మార్పుతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా బాలికలందరికీ ఉచితంగా హెచ్?పీవీ వ్యాక్సినేషన్ చేయించాలని తీర్మానించింది. అలాగే 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా గర్దాసిల్ ఇంజెక్షన్ ఇవ్వాలని నిర్ణయించింది. మరోవైపు శ్రీనగర్?లో రూ.1667 కోట్లతో ఎయిర్?పోర్ట్ నిర్మాణానికి, రూ.1667 కోట్లతో అహ్మదాబాద్ మెట్రో విస్తరణకు ఆమోదం తెలిపింది. అలాగే విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టాలని నిర్ణయించింది.

### కేరళన్, కేరళైట్ పదాల మాటేమిటి?

కేరళ పేరును కేరళంగా మార్చడంపై కాంగ్రెస్ నేత శశిథరూర్ తనదైన రీతిపై స్పందించారు. రాష్ట్రం పేరును మారిస్తే అక్కడి ప్రజలను పిలిచే 'కేరళైట్?', 'కేరళన్?' లాంటి పదాల పరిస్థితి ఏమిటని సరదాగా ప్రశ్నించారు. 'కేరళం' వాసులను ఇకపై ఏమని పిలవాలి? అని చమత్కరించారు. వాస్తవానికి దీనిని కేబినెట్ నిర్ణయానికి ముందే ఎక్స్? వేదికగా ఆయన ఓ పోస్టు పెట్టారు. "ఇదంతా మంచిదే. కానీ ఇంగ్లీష్? మాట్లాడే మనలాంటి వారికి కోసం, భాషకు సంబంధించిన ఓ ప్రశ్న వేస్తాను. కేరళ ప్రజలను 'కేరళైట్'?, 'కేరళన్'? అనే పదాలతో పిలుస్తారు. రాష్ట్రం పేరును కేరళం అని మారిస్తే, అప్పుడు అక్కడి ప్రజలను 'కేరళమైట్' అంటారు. ఇదోదే సూక్ష్మజీవి పేరులా ఉంది. ఇక 'కేరళమియన్?' అంటే ఏదో అరుదైన ఖనిజం పేరులా అనిపిస్తోంది. ఈ పేరు మార్పు వల్ల పుట్టుకొచ్చే కొత్త పదాల కోసం కేరళ ముఖ్యమంత్రి ఓ పోటీని నిర్వహించాలేమో!"

### రాజాజీ విగ్రహం ఏర్పాటుపై హర్షం

మరోవైపు సోమవారం రాత్రి శశిథరూర్?, రాష్ట్రపతి భవన్?లో సి.రాజగోపాలాచారి (రాజాజీ) విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్ గణతంత్ర రాజ్యంగా మారకముందు, (రాష్ట్రపతి పదవి ఏర్పడక ముందు) గవర్నర్ జనరల్‌గా పనిచేసిన ఏకైక భారతీయుడు రాజాజీ అని ఆయన గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచే ఆయన స్వతంత్ర పార్టీ సిద్ధాంతాలకు తాను బలమైన మద్దతుదారుడనని చెప్పారు. ప్రభుత్వ జోక్యం వంటగది, పడకగది, గ్రంథాలయాల వరకు ఉండకూడదనే ఆయన దృఢమైన భావాలను శశిథరూర్ కొనియాడారు. నేడు ఆయనను అనుసరించేవారు తక్కువ మంది ఉండడం విచారకరమని వ్యాఖ్యానించారు.

# రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్ని అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత, రైతుల ప్రయోజనాలు, పార్లమెంటరీ వ్యవస్థ అన్నీ ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన రైతు మహాచౌపాల్ సభలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.

### ప్రధాని స్పందించలేదు: రాహుల్

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే తన పుస్తకంలోని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన రాహుల్, చైనా ట్యాంకులు సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు ఆదేశాల కోసం రక్షణ మంత్రికి ఫోన్ చేసినా స్పందన రాలేదని నరవణే రాశారని చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఎవరూ స్పందించలేదని ఆయన పేర్కొన్నారని తెలిపారు. చివరికి యుద్ధ నిర్ణయం ప్రధాని తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాని స్పందించలేదని, ఆర్మీ చీఫ్‌ను ఒంటరిగా వదిలేశారని రాహుల్ వ్యాఖ్యానించారు. యుద్ధం చేయాలా వద్దా అన్నది రాజకీయ నిర్ణయమని, అది సైన్యానికి మోపలేమని స్పష్టం చేశారు.

### వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా అమెరికాతో ఒప్పందం!

ఇక ఇండో-- యూఎస్ ట్రేడ్ ఒప్పందంపై కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో కుదిరిన ఈ ఒప్పందం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకమని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ఉందని చెప్పారు. ఐదు నెలల పాటు



వ్యవసాయ ఉత్పత్తుల అంశం కారణంగా ఈ ఒప్పందం నిలిచిపోయిందని, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వం కూడా అంగీకరించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్లి నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్?కు ఫోన్ చేసి ఒప్పందానికి సిద్ధమని చెప్పారని ఆరోపించారు.

### ఎప్‌స్టీన్ ఫైళ్ల వెనుక అనుమానాలు

"నాలుగు నెలలు ఏమీ జరగలేదు. ఒక్కసారిగా ప్రధాని కాల్ చేసి రైతులను అమ్మేశారు. గార్మెంట్ రంగాన్ని కూడా నష్టపరిచారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారు" అంటూ విమర్శించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రధానికి సవాల్ విసిరారు. అమెరికాలో ఎప్?స్టీన్? కేసుకు సంబంధించిన లక్షల ఫైళ్లు ఉన్నాయని, అవి వెలుగులోకి రాకపోవడం వెనుక కూడా అనేక అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అదానీ పేరే వినిపిస్తోందని, ఆ సంస్థ కేవలం కంపెనీ కాదని, బీజేపీ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా మారిందని ఆరోపించారు. "అమెరికా సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత ఇతర దేశాలు యూఎస్?తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని నిర్ణయించు కున్నాయి. కానీ ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఈ వేదిక నుంచి నేను మోదీని సవాలు చేస్తున్నా. అమెరికా సుప్రీంకోర్టు ఈ ఒప్పందంపై తీర్పు ఇచ్చిన తర్వాత, అమెరికాతో ఒప్పందాన్ని రద్దు చేయండి. ట్రంప్ ఒత్తిడి కారణంగా ఆయన ఒప్పందాన్ని రద్దు చేయలేరు. భారత్?లో అత్యధిక జనాభా, అత్యధిక డేటా ఉంది. కానీ ప్రధాని మోదీ మన డేటా మొత్తాన్ని అమెరికాకు ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఒత్తిడి లేకపోతే, ఆయన ఇలా చేసి ఉండేవారు కాదు. తన ఇమేజ్‌ను, రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడానికి ఆయన భారతదేశాన్ని అమ్మేశారు" అని రాహుల్ ఆరోపించారు.

### ప్రజలతో కలిసి పోరాటం

పార్లమెంటరీ వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొలిసారి లోక్‌సభ ప్రతిపక్ష నేతకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని తెలిపారు. లోక్‌సభ లో ప్రసంగం ప్రారంభించగానే అడ్డుకున్నారని, తన మాట వినిపించనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలు, జాతీయ భద్రత, ప్రజాస్వామ్య వ్యవస్థ అంశాల్లో కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. దేశ ప్రయోజనాల కంటే వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలు ముందుకు రావొద్దని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# చైనా జే-20కి చెక్...

భారత వాయుసేన (ఐఏఎఫ్) తన సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా కీలక యోచనలు చేస్తోంది. ఇటీవలే జరిగిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత, రష్యాకు చెందిన ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ 'సుఖోయ్ ఎస్‌యూ-57' కొనుగోలుపై రక్షణ వర్గాల్లో చర్చలు మళ్లీ ఊపందుకున్నాయి. చైనా, పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఈ అత్యాధునిక యుద్ధ విమానాలను సమకూర్చుకోవాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే, వాయుసేన సుమారు 40 ఎస్‌యూ-57 జెట్లను ఆర్డర్ చేసే అవకాశం ఉందని సమాచారం. గత ఏడాది పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ వాయుసేనతో జరిగిన గగనతల పోరాటాలు భారత రక్షణ వ్యూహకర్తలకు కొత్త పాఠాలు నేర్పాయి. ఆధునిక యుద్ధ తంత్రంలో ఫైటర్ జెట్లు నేరుగా తలపడే డాగ్‌ఫైట్ కన్నా, శత్రువు కంటపడకుండా దాడి చేసే స్టెల్త్ టెక్నాలజీకే ప్రాధాన్యత పెరిగిందని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో, రాడార్లకు చిక్కని ఐదో తరం యుద్ధ విమానాల ఆవశ్యకతను ఐఏఎఫ్ గుర్తించింది. ఇప్పటికే చైనా జే-20 పేరుతో సొంతంగా స్టెల్త్ ఫైటర్‌ను అభివృద్ధి చేసింది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ పాకిస్థాన్‌కు కూడా అందే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో, భారత్ వేగంగా స్పందించాల్సిన అవసరం ఏర్పడింది.



### ఎస్‌యూ-57 ప్రత్యేకతలు ఏంటి?

రష్యా అభివృద్ధి చేసిన ఎస్‌యూ-57 ఒక శక్తివంతమైన ఐదో తరం మల్టీరోల్ స్టెల్త్ ఫైటర్. శత్రు రాడార్లను ఏమార్చేలా ప్రత్యేకమైన ఎర్‌ఫ్రేమ్ డిజైన్, రాడార్ తరంగాలను శోషించుకునే మెటీరియల్స్‌తో దీనిని నిర్మించారు. సూపర్‌క్రూయిజ్ సామర్థ్యం (ఆఫ్టర్‌బర్నర్ అవసరం లేకుండానే సూపర్‌సానిక్ వేగంతో ప్రయాణించడం), అడ్వాన్స్‌డ్ సెన్సార్ ఫ్యూజన్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. గగనతలం నుంచి గగనతలానికి, భూమిపైకి క్షిపణులను ప్రయోగించే సత్తా దీని సొంతం.

### మధ్యంతర పరిష్కారంగానే..

భారత్ సొంతంగా 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్' (ఏఎంసీఏ) పేరుతో ఐదో తరం ఫైటర్ జెట్‌ను అభివృద్ధి చేస్తోంది. అయితే దీని తొలి ప్రయోగాత్మక ఫ్లైట్ 2028-29లో జరిగి, 2035 నాటికి గానీ వాయుసేనలోకి పూర్తిస్థాయిలో చేరే అవకాశం లేదు. ఈ సుదీర్ఘ కాలంలో ఏర్పడే వ్యూహాత్మక అంతరాన్ని పూడ్చడానికే ఎస్‌యూ-57 జెట్లను ఒక 'బ్రిడ్జింగ్' పరిష్కారంగా భారత్ చూస్తోంది. గత ఏడాది జరిగిన ఏరో ఇండియా 2025లో రష్యా ఈ విమానాన్ని ప్రదర్శనకు ఉంచింది. అయితే, ప్రస్తుతానికి ఈ కొనుగోలుపై ఎలాంటి అధికారిక ఒప్పందం జరగలేదని, కేవలం చర్చల దశలోనే ఉందని రక్షణ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు దూరంగా కేంద్ర గ్రాంట్లు

-మొదటిపేజీ తరువాయి

నిధులు ఇస్తూ ఉంటుంది. దాంతో పాటు స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలకు కూడా కేంద్రం నుంచి గ్రాంట్లు వస్తుంటాయి. రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉండే యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలు, తదితరాలకు ఈ రూపంలో నిధులు ఇస్తారు. వివిధ రకాలుగా వచ్చే గ్రాంట్ల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా బడ్జెట్?లో పొందుపరుస్తారు. ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో ఏ మేరకు వచ్చే అవకాశం ఉందో అంచనా వేసి, బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేస్తారు. గ్రాంట్ల విషయంలో అంచనాలకు చాలా దూరంగా ఉంటోంది. బడ్జెట్?లో అంచనా వేసే మొత్తంలో మూడో వంతు కూడా కేంద్రం నుంచి రావడం లేదు.




### బడ్జెట్‌లో గ్రాంట్లు సగానికి తగ్గింపు

2021-22 బడ్జెట్?లో అంచనా వేసిన గ్రాంట్ల మొత్తం రూ.38,669 కోట్లు కాగా, కేంద్రం నుంచి అందులో 22 శాతం మేర రూ.8,619 కోట్లు రాష్ట్రానికి వచ్చాయి. 2022-23లో గ్రాంట్ల రూపంలో రూ.41,002 కోట్లు వస్తాయని అంచనా వేశారు. కానీ కేంద్రం నుంచి వచ్చిన మొత్తం రూ.13,179 కోట్లు మాత్రమే. అంచనాలో 32 శాతంగా ఉంది. 2023-24 లో అంచనా వేసిన గ్రాంట్ల మొత్తం రూ.41,259 కోట్లు అయితే, కేంద్రం నుంచి అందులో 23 శాతం మేర రూ.9,729 కోట్లు వచ్చాయి. 2024-25 బడ్జెట్?లో గ్రాంట్ల అంచనాను సగానికి తగ్గించారు. రూ.21,636 కోట్ల అంచనా వేస్తే కేంద్రం అందులో 36 శాతం రూ. 7,913 కోట్లు రాష్ట్రానికి ఇచ్చింది. బడ్జెట్?లోనే భారీగా తగ్గించినప్పటికీ వచ్చిన మొత్తం కనీసం 40 శాతం కూడా దాటలేదు.

### రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 బడ్జెట్?లో కూడా గ్రాంట్ల అంచనా పరిమితంగానే ఉంది. రూ.22,782 కోట్లు కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో వస్తాయని అంచనా వేస్తే జనవరి నెలాఖరు వరకు అందులో కేవలం 18 శాతానికి పైగా రూ.4,213 కోట్లు మాత్రమే వచ్చాయి. మిగిలిన రెండు నెలల్లో ఏ మేరకు వస్తాయో చూడాలి. ఇటీవల కేంద్ర బడ్జెట్ సందర్భంగా 16వ ఆర్థిక సంఘం నివేదికను ప్రవేశపెట్టారు. రానున్న ఐదు ఆర్థిక సంవత్సరాలు ఆ నివేదిక ప్రకారమే రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు రానున్నాయి. ఈసారి ఆర్థిక సంఘం కొన్ని మార్పులు, చేర్పులు చేసింది. వివిధ రూపాల్లో రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉన్న నిధులకు సంబంధించి ప్రభుత్వానికి స్పష్టత వచ్చింది. వాటన్నింటిని పరిగణలోకి తీసుకొని బడ్జెట్?లో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ల మొత్తాన్ని పొందుపరచనున్నారు.

# రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో..
# నువ్వు చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తది

-మొదటిపేజీ తరువాయి

చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీలలోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో



ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారు' అని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు. 'నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలం. క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది. అధికార పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుంది. బాల్క సుమన్‌ను దగ్గరలో ఉన్న జైలులో పెట్టకుండా దూరంగా ఉన్న జైలులో పెట్టి.. దోమలు ఎక్కువగా ఉన్న గదిలో ఉంచి వేధిస్తున్నారు. వీటన్నింటిని గుర్తుపెట్టుకుంటాం' అని వార్నింగ్ ఇచ్చారు.

# అరచేతిలో తెగిన కత్తి
# కామినేని ఆస్పత్రిలో
# 'ఛత్రపతి శివాజీ' పాట వినిపిస్తూ సర్జరీ!

ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నెత్తుటి తిలకం దిద్దుదామనుకుని ఓ యువకుడు చేతికి గాటు పెట్టుకోవడంలో పొరపాటున అరి చేతికి లోతు గాయమైంది. వేలి నరాలు అరచేతి వరకు తెగిపోయేలా చేసింది. హైదరాబాద్ నగరానికి చెందిన 26 ఏళ్ల యువకుడు ఓ ఈవెంట్?లో భాగంగా ఓ పాఠశాలలో విద్యార్థులకు కల్చరల్? యాక్టివిటీస్?లో భాగంగా ప్రదర్శన ఇస్తున్నాడు. 'శూర్ వీర్' అనే పాటలో శివాజీ చిత్రపటానికి తిలకం దిద్దే ఉద్వేగ భరిత సన్నివేశంలో కత్తితో చేతికి చిన్న గాటు పెట్టి నెత్తుటి తిలకం దిద్దాలని భావించాడు. కానీ కత్తి చాలా పదునుగా ఉండడంతో కుడిచేతి చిటికెన వేలు క్రింది భాగంలో లోతుగా అంటే సగం అరచేతి వరకు తెగింది. చిటికెన వేలు, పక్కన వేలుకు వెళ్లే నరాలు, రక్తనాళాలు కట్? అయ్యి తీవ్ర రక్తస్రావం అయ్యింది. చేతివేళ్లు క్రమంగా స్పర్శ కోల్పోవడంతో పాటు పని చేయలేదు. యువకుడు వెంటనే కామినేని ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎల్బీనగర్?లోని కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్ రికన్స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ బి. కృష్ణ చైతన్య వెల్లడించారు.

### ఉద్వేగ భరిత పాటకు

ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు గత కొన్నేళ్లుగా వృత్తి రీత్యా ప్రైవేట్ స్కూళ్లలో కరాటే ట్రైనర్?గా పని చేస్తున్నాడు. వృత్తి నిర్వహణలో భాగంగా ఈ నెల 14న సాయంత్రం ఒక పాఠశాలలో ప్రదర్శన ఇస్తూ, శూర్ వీర్ అనే ఉద్వేగ భరిత పాటకు శివాజీ చిత్రపటానికి నెత్తుటి తిలకం దిద్దే సమయంలో దురదృష్టవశాత్తు అతడి అర చేతికి లోతైన గాయం అయింది. తీవ్రమైన బ్లీడింగ్?తో వెంటనే కామినేని ఆస్పత్రి ఎమర్జెన్సీకి వచ్చారు.



### ఆక్సిజన్ శాతం తగ్గిపోయింది

వెంటనే కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్ రికన్?స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ కృష్ణ చైతన్య పరిశీలించారు. అతని కుడి చేతి రెండు వేళ్ల కదలికలు పూర్తిగా ఆగిపోయాయి. వేళ్లలోని నరాలు కట్? కావడంతో రెండు వేళ్లలో రక్తం ఆక్సిజన్ శాతం కూడా తగ్గిపోయింది. స్పర్శ సంబంధిత నరాలు కూడా తెగిపోవడంతో రెండు వేళ్లకు ఎలాంటి చలనం లేకుండా పోయింది. వెంటనే అతడిని వైద్యసిబ్బంది ఆపరేషన్ థియేటర్?కు తరలించారు. వేలులోని నరాలు, రక్తనాళాలు, నొప్పి, ఉష్ణోగ్రత వంటి భావనలను మెదడుకు పంపే సున్నితమైన నాళాలు, అలాగే చిన్న వేలుకు రక్తం సరఫరా చేసే దమనులకు సర్జరీ చేసి మరమ్మతు చేశారు.

"ఆపరేటింగ్ మైక్రోస్కోప్ కింద సున్నితమైన రక్తనాళాలు, నరాలను మానవ వెంట్రుక కంటే సన్నని సూచర్?తో కుట్లు వేశాం. ఈ సర్జరీకి సాంకేతికంగా సూపర్ మైక్రో సర్జరీ అంటారు. శస్త్రచికిత్స ప్రారంభించే ముందు, అతడు ఈవెంట్? వేదికపై ఏ పాటకు ప్రదర్శన ఇస్తున్నాడో అడిగి తెలుసుకున్నాం. అతను "శూరవీర్" పాటకు ప్రదర్శన ఇస్తున్నానని, ఆ సంఘటనకు ముందు ఆ పాట తనను భావోద్వేగానికి గురి చేసిందని చెప్పాడు. అందువల్ల, అతని ఆందోళన మొత్తం తగ్గించి, ధైర్యం పెంచేందుకు అదే పాటను ప్లే చేస్తూ సర్జరీని ప్రారంభించాం. శస్త్ర చికిత్స అనంతరం అతను చేతి వేళ్లకు స్పర్శ రావడంతో నొప్పి తెలియడం ప్రారంభమైంది. దీంతో చిన్నవేలులో రక్త ప్రసరణను మళ్లీ పునరుద్ధరించగలిగాం. ఇదంతా ప్రమాదం జరిగిన వెంటనే ఆస్పత్రికి రావడం వల్ల చేతి వేళ్లను కోల్పోకుండా సర్జరీ చేసి పెద్ద ప్రమాదాన్ని నివారించగలిగాం." ఈ రకమైన ప్రమాదాలు జరగడం తరచుగా చూస్తూ ఉంటామని వైద్యులు తెలిపారు. కానీ కొన్ని సందర్భాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే శస్త్రచికిత్స అందకపోతే చేతివేళ్లను కోల్పోవాల్సి ఉంటుందన్నారు. అందుకే ప్రమాదాలు జరిగిన వెంటనే ఆస్పత్రికి రావాలని డాక్టర్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల తరహాలోనే పరిషత్ ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిషత్? ఎన్నికల్లోనూ అదే జోరు, ఉత్సాహాన్ని కొనసాగించేలా మంత్రులంతా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 3 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్? 2) వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చర్చించినట్లు తెలిసింది. ప్రతి ప్రభుత్వ శాఖలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నివేదిక తయారు చేయాలని సూచించినట్లు తెలిసింది. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా ఈ కార్యక్రమాలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

### మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

సీఎస్ రామకృష్ణారావు దీనిపై వివరాలను మంత్రివర్గానికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నివేదికలను పరిశీలించి ఎలాంటి కార్యక్రమాలను ఏ రకంగా చేపట్టాలో అధ్యయనం చేయాలని మంత్రులు ఉత్తమ్ ?కుమార్? రెడ్డి, శ్రీధర్ ?బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రానున్న మంత్రివర్గ సమావేశానికి ఈ ఉపసంఘం నివేదికను తయారు చేసి ఇవ్వాలని సూచించనట్లు తెలిసింది.

### కేంద్రం సమాధానానికి ఎదురుచూపు

తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు ఆమోదం పొందినప్పటికీ ఈ బిల్లు చట్టరూపం దాల్చేందుకు రాష్ట్రపతికి చేరింది. బీసీలకు విద్య, ఉద్యోగ, ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్? కల్పించాలనేదే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. అయితే దీనికి రాష్ట్రపతి ఇంకా ఆమోదముద్ర వేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేసేందుకు ప్రయత్నించినా హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఈ ప్రక్రియ మరింత కష్టంగా మారింది. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస పార్టీ సత్తా చాటింది. 84 సీట్లను కాంగ్రెస్? కైవసం చేసుకోగా, బీఆర్?ఎస్? 17 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే బీజేపీ కేవలం ఒకే స్థానంలో విజయం సాధించింది. మరో మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజారిటీ కనబరచగా, 36 స్థానాల్లో హంగ్? పరిస్థితి నెలకొంది. వివిధ పార్టీల మధ్య పొత్తులు ఏర్పడంతో, స్వతంత్ర అభ్యర్థుల మద్దతు వల్ల చాలా చోట్ల ఛైర్? పర్సన్లు ఎన్నికయ్యారు. ఈ రకంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్? జిల్లా పరిషత్? ఎన్నికల్లోనూ తన బలాన్ని నిరూపించేందుకు అడుగులు వేస్తోంది.

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేసిన తిరుపతి 1978లో జగిత్యాల జైత్రయాత్రతో ఆకర్షితుడయ్యాడు. అనంతరం1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో చేరి 1984లో గణపతి సూచనలు చేయగా తిరుపతి, మల్లా రాజిరెడ్డి దండకారణ్యానికి వెళ్లారు.

### సెంట్రల్ మిలిటరీ కమిషన్

మహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారని డీజీపీ పేర్కొన్నారు. తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడని 2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యి 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారని, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారని డీజీపీ వెల్లడించారు.

### రాజిరెడ్డిది మంథని శాస్త్రపల్లి గ్రామం

మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారని ఆయన స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రపల్లి గ్రామమని తెలిపారు. మల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యమన్న డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారని అన్నారు. మల్లా రాజిరెడ్డి 1974లో ఆర్ఎస్‌యూలో చేరి కిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. 1980లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూ ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు.

### జైలు నుంచి తప్పించుకుని

1988లో ఆదిలాబాద్ జైలు నుంచి మల్లా రాజిరెడ్డి తప్పించుకున్నారని అక్కడ మంగీ సారథ్యంలో ఈయన పనిచేసినట్లు డీజీపీ తెలిపారు. గడ్చిరోలిలో డివిజనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేసిన రాజిరెడ్డి 1987లో దండకారణ్య కమిటీ తొలి కార్యదర్శిగా ఎదిగి 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. 2001లో సౌత్, వెస్ట్ రీజినల్ బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా రాజిరెడ్డిని నియమించారని, 2007లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా, 2007లో కేరళలో అరెస్టై, 2009లో విడదల్యాయక మళ్లీ అజ్ఞాతవాసం బాట పట్టినట్లు వివరించారు. 2010-16 మధ్య సీవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, 2017లో ఒడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శి, 2022 నుంచి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారని వెల్లడించారు. "మేం ప్రజల సమస్యలపై వారి తరఫున కలిసి పనిచేస్తాం. పార్లమెంటరీ వ్యవస్థలోకి వెళ్లాలనేది మా ఉద్దేశం కాదు. ప్రజల సమస్యలపై జరిగే పోరాటాలను సంఘటితం చేయడం కోసం చట్ట పరిధిలో పనిచేయాలని లోతుగా ఆలోచించాం. అవకాశం ఉన్నప్పుడల్లా ప్రజల పోరాటాలకు మద్దతుగా నిలబడతామని హామీ ఇస్తున్నాం. మావోయిజం మాత్రం ఎప్పటికీ ముగిసిపోదు. ప్రపంచవ్యాప్తంగా అది అభివృద్ధి చెందుతూనే ఉంటుంది" తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90 లక్షల నగదు బహుమతిని చెక్కుల రూపంలో చెల్లిస్తారు. అలాగే తెలంగాణ పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం కింద వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తామని డీజీపీ తెలిపారు.

## రైతుభరోసా 5 సార్లు ఇవ్వాల్సి ఉంటే రెండు సార్లు ఎగనామం.. మీరు దివానా గాళ్లని ఒప్పుకుంటున్నరా రేవంత్ రెడ్డి..?

రైతుభరోసా ఇవ్వకుండా ఉండటానికి మేమేమ్నా దివానాగాళ్లమా అని ఎన్నికల ముందు చెప్పిన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి.. ఇప్పుడు తాము దివానాగాళ్లమని ఒప్పుకుంటున్నట్టేనా..? అని బీఆర్ఎస్ నాయకుడు, రెడ్కో మాజీ ఛైర్మన్ వై.సతీష్ రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ బుద్ధి ఏంటో తెలుసు కాబట్టే.. వాళ్లు వస్తే రైతుబంధుకు రాం రాం అంటారని.. ఎన్నికల సమయంలోనే తెలంగాణ జాతిపిత కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అదే పని చేస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే ఎకరానికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. రూ.15 వేలు కాదు కదా.. కనీసం కేసీఆర్ ఇచ్చినట్టుగా రూ.10 వేలు కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు మొత్తం ఐదు సార్లు రైతుభరోసా ఇవ్వాల్సి ఉంటే.. కేవలం ఒకసారి మాత్రమే రైతుభరోసా ఎకరానికి ఏడాదికి రూ.12 వేలు ఇచ్చారన్నారు . 2023-24 యాసంగి రైతుబంధు కోసం కేసీఆర్ సర్కారు నిధులు సమకూర్చి పెట్టి వెళితే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని కాంట్రాక్టర్లకు ఇచ్చిందని ఆరోపించారు. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు.. మే నెల వరకు ఇచ్చారని... అప్పుడు కూడా లోక్ సభ ఎన్నికలు ఉండటంతో ఇచ్చారని చెప్పారు. 2024 వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు. ఇక 2024-25 యాసంగికి మూడెకరాల వరకు ఇచ్చి మిగతా వారికి ఎగ్గొట్టారని వివరించారు. ఆ తర్వాత 2025 వానాకాలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు లేదా సర్పంచ్ ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతో మొటిసారి రైతుభరోసా ఇచ్చారన్నారు. ఇప్పుడు యాసంగి పంటకు వచ్చే సరికి మళ్లీ ఎగనామం పెట్టారని అన్నారు. దానికి కూడా శాటిలైట్ సర్వే అని.. సాగు చేసిన వారికే రైతు భరోసా అని కొర్రీలు పెట్టడంపైనా వై.సతీష్ రెడ్డి మండిపడ్డారు.

# ఉట్నూర్ ఐటీడీఏ చైర్మన్ పదవిపై చర్చ..!

## జల్కే పాండురంగ్‌కు మద్దతుగా కాంగ్రెస్ నేతల వినతి

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ :** ఉట్నూర్ ఐటీడీఏ చైర్మన్ పదవి అంశం జిల్లాలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన ఈ పదవిని ఆదివాసీ బిడ్డకే కేటాయించాలని డిమాండ్ బలపడుతోంది. ఈ నేపథ్యంలో బజార్ హత్నూర్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కే పాండురంగ్‌కు మద్దతుగా నాయకులు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రాన్ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ కు అందజేశారు. గిరిజనుల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకునే నాయకత్వం అవసరమని, ఆదివాసీ కుటుంబానికి చెందిన జల్కే పాండురంగ్ ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలరని నాయకులు పేర్కొన్నారు. అడవి హక్కులు, భూమి సమస్యలు, ఉపాధి, విద్య, ఆరోగ్య రంగాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సవాళ్లపై పాండురంగ్‌కు అవగాహన ఉందని తెలిపారు. పార్టీ కష్టకాలంలోనూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఐటీడీఏ చైర్మన్ పదవి కేవలం రాజకీయ నియామకం కాకుండా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే బాధ్యతగా పేర్కొన్నారు. ఆదివాసీ బిడ్డ చేతుల్లో ఈ బాధ్యత ఉంటే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయని, గిరిజనుల విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, ఆదివాసీ కుల సంఘాల 9 తెగలకు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి



వరకు నాయకత్వం వహించిన అనుభవం జల్కే పాండురంగ్‌కు ఉందని తెలిపారు. గిరిజన హక్కుల సాధన, భూసమస్యల పరిష్కారం, విద్య--ఉపాధి అవకాశాల కోసం పోరాటం, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత కోసం కృషి చేసిన అనుభవం ఆయనకు ఉన్నదని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆడే గజేందర్ విషయాన్ని ఉన్నత నాయకత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.గిరిజన హక్కులు, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం నేపథ్యంలో ఈ డిమాండ్‌కు పార్టీ వర్గాల్లో ప్రాధాన్యం పెరుగుతోంది.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

## ఉద్యమ ఐక్యతకు కట్టుబడి పనిచేయాలని నాయకుల పిలుపు

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి :** జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఉద్యమకారుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా స్థాయిలో ఉద్యమ ఐక్య వేదికగా సంఘాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు సమిష్టిగా పనిచేస్తూ తెలంగాణ ఉద్యమ ఆశయాల సాధనకు కృషి చేయాలని తీర్మానించారు. అనంతరం సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ కమిటీని అధికారికంగా ప్రకటించారు. సంఘం అధ్యక్షుడిగా బైండ్ల అశోక్ కుమార్ ఎంపిక కాగా, ఉపాధ్యక్షులుగా గౌతమ్ రెడ్డి, పవిత్ర రావు, నర్సింహారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా సూర్యకుమార్ గౌడ్, ప్రధాన సలహాదారుడిగా నంద కిషోర్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా సాయిలు నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా పురుషోత్తం, విద్యాసాగర్, ఉదయ్, బాలనాయక్, నరేష్‌లను ఎంపిక చేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, సామాజిక న్యాయం మరియు




ఉద్యమ విలువల పరిరక్షణ కోసం జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఉద్యమకారులు అందరూ సంఘ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తి





**సిద్దిపేట :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. నేటి నుండి ఏప్రిల్ 18వ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖలో ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 9946 మంది మరియు రెండో సంవత్సరం విద్యార్థులు 10089 మంది మొత్తం 20035 మంది పరీక్షలకు హాజరుకానుండగా 42 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎలాంటి ఆవంచనీయ సంఘటన జరగకుండా ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తామని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ. నేటి నుంచి వచ్చే నెల మార్చి 18వ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ఎస్ సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, పరీక్ష సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని ఆదేశించారు.అలాగే విద్యార్దులు నిర్ధేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్దులు మానసికంగా ఒత్తిడికి గురైతే, ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెంః 14416 కి ఫోన్ చేస్తే నిపునులు కౌన్సిలింగ్ ల ఇస్తారన్నారు విద్యార్దులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంః 9949330191 కి ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపిఎస్ ఆయేషా ఫాతిమా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డిపిఓ రవీందర్, ఆర్టీసీ, రవాణా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**వాస్తవ నేస్తం,భీంపూర్:** ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించి, సురక్షితంగా ప్రయాణించాలని భీంపూర్ ఎస్ఐ విక్రమ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆర్రివ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రత పై ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు,వివిధ శాఖలకు చెందిన మహిళా సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్ తప్పకుండా ధరించాలని,అతివేగంగా వాహనాలు నడపరాదని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నలంద ప్రియ, ఎంపీడీవో గడ్డం గోపాల కృష్ణ రెడ్డి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, 10వ తరగతి పరీక్షలను పకడిబందిగా నిర్వహించాలి

### సీఎస్ కె.రామ కృష్ణ రావు

నేటి నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణపరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి.పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్.. ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ. నేటి నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

## బఫర్ జోన్ పేరుతో ఇండ్ల తొలగింపును ఆపాలి

### సీపీఐ (ఎమ్ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్ :** మూసి సుందరీకరణలో భాగంగా బఫర్ జోన్ పేరుతో పేదల ఇండ్లను కూల్చాడ నీ తక్షణమే నిలిపి వేయాలని సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్నీ డిమాండ్ చేశారు ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ' మూసి నది మురికి కూపంగా మారిన నేపద్యంలో ప్రక్షాళన, నిజమైన నిజమైన పునర్జీవం జరగాలని హైదరాబాద్ ప్రజలు కోరుకుంటున్నారు,కానీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చూస్తుంటే ప్రక్షాళన కంటే సుందరీకరణ,రియల్ ఎస్టేట్,టూరిజం వ్యాపారికరనే కె ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం అవుతున్నది అని మూసి నదికి ఇరు వైపుల 50 మీటర్ల వరకు " బఫర్ జోన్" పేరుతో దశద్బులుగా నివసిస్తున్న ప్రజల ఇండ్లను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధపడటం అన్యాయమైనది , ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకున్న ఇండ్లను ఇపుడు అక్రమంగా ఎలా ప్రకటిస్తారు? బఫర్ జోన్ లో ఉంటే గతంలో అనుమతులు ఎలా ఇచ్చారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఏక పక్షంగా కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం అని పేర్కొన్నారు, మూసి నది వరదలతో ఏనాడు మునిగి పోనీ బస్తీలు,కాలనీలను ఈ ప్పుడు తొలగించాల్సిన అవసరం ఏమొచ్చింది? గరిష్ట నది ప్రవాహ మట్టం వివరాలను ఎందుకు ప్రజలకు వెల్లడించడం లేదు? అని నిలదీశారు" గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ' రీ వర్ ఫ్రోంట్ డెవలప్మెంట్" పేర్లతో పేద ప్రజల ను నిరస్రేయుల్ని చేసి, ఆ భూములను ,టూరిజం,ప్రవేట్ ప్రాజెక్టు లకు కట్ట బట్టే ప్రయత్నని విరమించుకోవాలని డిమాండ్ చేశారు, గుజరాత్ లోని సబర్మతి నది అభివృధి నమూనతో వేలాది పేదలను అక్కడ నుండి తరిమేసి నారు,అక్కడి పరిస్థితి హైదరాబాద్ ప్రజల కు రాబోతున్నది కావున రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెన్నకి తీసుకోవాలని డిమాండ్ చేశారు ,ఆ ప్రాజెక్ట్ డీ పి ఆర్ , ఎమ్ ఎఫ్ ఎల్ వివరాలను బహిర్గతం చెయ్యాలని కోరారు మూసి నది పరివాహక ప్రజల శాశ్వత పరిష్కారం తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షం లో మూసి బాదితుల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట :** రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన 'ఎరైవ్ అలైవ్ ' 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ మరియు పోలీస్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా డ్రైవర్లకు కలర్ బ్లైండ్, వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అని అలాంటి వారికి చికిత్స ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ ముఖ్యంగా డ్రైవర్లకు సమస్యలు లేకుండా కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవసరమని తెలిపారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఆటో, టాక్సీ డ్రైవర్కు కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడమే కాకుండా, తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించబడతాయని ఎస్పీ వివరించారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు.

ఈ శిబిరం ద్వారా మొత్తం 70 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com